


# సాగినభూమి

### కలువకొలను సదానంద.

''ఆ తల్లి ప్రేమతో బిడ్డ ఒళ్ళంతా నాకింది. 'రేపట్నించీ నీ ఆలనా పాలనా చూసే వాళ్ళెవర్రా నాయనా? తల్లిలేని బిడ్డంటే అందరికీ చిన్నచూపే కద్రటా కొడుకా! ఎవ్వరితోనూ తగువలు పెట్టుకోకురా తండ్రీ! పెద్దల్ని ఎదిరించి మాట్లాడబోకురా కన్నా!...' అని హితవులు చెప్పి, కడుపునిండా పాలు పట్టింది.

''అక్కలారా! అన్నలారా! వీడు ఇంకమీద నా బిడ్డకాదు, మీ బిడ్డ. దయచూపండి. ముందరికొస్తే కుమ్మబోకండి. వెనకాలొస్తే తన్నబోకండి. ఏదైనా తప్పుచేస్తే మందలించి మన్నించండి!'' అని మందలోని గొడ్లను కన్నీళ్ళతో బతిమాలింది. గుండె రాయిచేసుకుని పులిదగ్గరికి బయల్దేరింది...''

చెమ్మగిల్లిన కళ్ళతో ఉద్వేగభరితంగా కథచెబుతున్న మేష్టారు. చెంపలమీద కన్నీళ్ళు జాలువారుతుండగా ఊపిరి బిగబట్టి ఉత్కంఠతో వింటోన్న ఒకటో తరగతి పిల్లలు.



పెద్దకథలపోటీలో మొదటిబహుమతి పొందిన కథ

గుండె తెగిపోయినట్లై, 'అమ్మా...' అంటూ వెక్కి వెక్కి ఏడుపందుకున్న రాముడు!

కథ ఆగిపోయింది. రాముణ్ణి ఊరుకోబెట్టడం సాధ్యంకాలేదు మేష్టారికి. కేవలం వారి ఉపశమనం కోసమే మిగతా కథను గబగబా పూర్తిచేయాల్సొచ్చింది.

పులి జాలిపడింది. ఆవు క్షేమంగా తిరిగొచ్చింది, తన లేగ దగ్గరికి. పిల్లల ముఖాల్లో జ్యోతులు వెలిగాయి. కన్నీటి చారికల్ని తుడుచుకుని, చెంపలమీద చిరునవ్వుల్ని అద్దుకున్నారు వాళ్ళు.

కానీ,

రాముడి చెంపలమీద కన్నీటి చారికలు ఆరిపోయే లోగానే, వాడి బాల్యమంతా గడిచిపోయింది. ఆ లేగదూడదే అదృష్టమంటే! గంగిగోవులాంటి తన తల్లి — చల్లని చూపులతో దేవతాస్త్రీలకంటే అందంగా వెలిగిపోయే అమ్మ — ఏమైపోయింది? ఎక్కడికెళ్ళింది? ఎప్పుడు తిరిగొస్తుంది? అసలొస్తుందో, రాదో!

ఐదేళ్ళు నిండిన రాముణ్ణి వాడి అమ్మమ్మ తొలిసారి బడికి తీసుకొచ్చినప్పుడు

చేతులు జోడించి మేష్టారితో అంది "దిక్కులేని బిడ్డ సామీ! నీ బిడ్డనుకుని నాలుగక్షరాలు నేర్పించు"

అడ్మిషన్ ఫారంలో కుర్రాడి వివరాలు రాసుకుంటూ "వీడి పేరేమి పెద్దమ్మా?" అని అడిగాడు మేష్టారు.

వాడి అయ్యో అమ్మో అయితే రామమూర్తి అనో రామకృష్ణ అనో కొంచెం నాజూకుగా చెప్పి వుండేవారో ఏమో — వెర్రిబాగుల ముసల్దికదా "రాముడు" అంది. రాముడు అనే రాసుకున్నాడు మేష్టారు.

వాడి కుడిచేతిమీద పచ్చబొట్లతో ఓ పేరుంది. బడి వాతావరణం ఒంటబట్టిన ఒకటో తరగతిపిల్లలకు ఆ పేరు చదవడం కష్టమేమీ కాదు. "చేతిమీద తులసి అని పొడిపించుకున్నావెందుకురా?" అని అడుగుతుంటారు వాళ్ళు.

"మా అమ్మ పొడిపించంది. మా అమ్మపేరే ఇది. నేనంటే మా అమ్మకు ఎంతో ఇష్టంకదా? అందుకని!"

"ఇష్టమైతే మీ అమ్మకదా పొడిపించుకోవాల, రాము అని?"

ఆ మాట విన్న రాముడు ఆలోచనలో పడతాడు. జ్ఞాపకాలను నెమరువేసుకుంటాడు. "ఏమో? మా అమ్మ చేతిమీద నాపేరే వుందేమో?" అంటాడు.

ఇంటికెళ్ళగానే అమ్మమ్మని అడుగుతాడు. "అవ్వా! అమ్మకు నేనంటే ఇష్టంలేదా?"

ముసల్ది నవ్వుతుంది. "ఓరి ఎర్రినన్నాసీ! నీ మీదకాకపోతే ఇంకెవరిమీద వుంటుందిరా దానికి?"

"మరైతే, నన్నొదిలిపెట్టేసి ఎందుకు పోయిందే?"

కాసేపు మౌనంగా ఉంటుంది ముసలామె. తరువాత కళ్ళనీళ్ళు పెట్టుకుంటుంది. "నిన్నేకాదురా నాయనా, అన్నిట్నీ వొదిలిపెట్టేసి పోయిందది. కట్టుగుడ్డల్తో మాయమైంది. ముక్కుపుల్లగూడా ముట్టుకోలేదు. దాని నగలన్నీ తీసి గుడ్డలో మూటగట్టి నీ ఒళ్ళో ఎట్టేసి ఎల్లిపోయింది. దాని బతుకట్లా బండలైపోయిందిగానీ, దాని పంచప్రాణాలూ

నువ్వేకదా?''

''అవ్వా! అమ్మదగ్గరికి పోదామే!''

''అదెక్కడుందో నాకు తెలిస్తే కదా? నీకోసరం అదే వొస్తుందిలేరా సామీ!''

''ఎప్పుడొస్తుంది?''

''రేపే వొస్తుందేమో? రేపు రాకపోయి నా పండగనాటికి రాకపోతుందా? పండక్కూ గూడా రాలేదనుకో! నువ్వు బాగా చదువుకుని పెద్దోడివైతే నీ మామ నీకు పిల్లనిచ్చి పెండ్లి జేస్తాడు. ఆ పెండ్లికి తప్పకుండా వొస్తుందిరా మీయమ్మ!''

ఎన్నో రేపులు రూపుమాసిపోయాయి. ఎన్నో పండుగలు వాగు నీళ్ళల్లా వచ్చి ఆగకుండా సాగిపోయాయి. మేతకెళ్ళిన ఆల మందలు క్రమం తప్పకుండా గోధూళివేళ ఇళ్ళకు తిరిగొస్తున్నాయికానీ, అమ్మ రాలేదు.

ఎందుకు వెళ్ళిపోయిందామె? ఎక్కడుందిప్పుడు?


''అమ్మ ఎప్పుడొస్తుంది మామా?'' అని అడిగితే, ''ఇంకెందుకొస్తుందిరా దరిద్రుడా? చచ్చిపోయిందికదా అది!'' అంటూ కసురుకుంటాడు వాడి మేనమామ.

''లేచిపోయింది'' అంటూ వుంటారు ఊళ్ళోవాళ్ళు.

లేచిపోవడమంటే ఏమిటో వాడికి అర్థం కాదు. చచ్చిపోయిందనే మాటకంటే లేచిపోయిందనే మాటే కాస్త ఊరటగా వుంటోంది వాడికి. లేచిపోయిందంటే, చచ్చిపోలేదనే కదా?

ప్రసవం కోసం పుట్టింటికొచ్చిన వాడి తల్లి — తులసి — మళ్ళీ మెట్టినింటికి వెళ్ళనే లేదు. మిలిటరీలో వున్న ఆమె భర్త సరిహద్దు ఘర్షణల్లో పోయాడని కబురొచ్చింది. బిడ్డనుకని, పుట్టింట్లోనే మోడుగా నిలిచిపోయిందామె. ఆమె చచ్చిపోయిందో లేచిపోయిందో ఎవరు ఎలా వర్ణించుకుంటేనేం, రాముడికి నాలుగేళ్ళు నిండాక జరిగింది ఆ సంఘటన.

అమ్మను పోగొట్టుకున్న రాముడు నిజం



గానే పుట్టుదర్రిద్రుడైపోయాడు. ఆ తియ్యటి ముద్దులిక లేవు. ఆ చల్లటి కౌగిళ్ళిక లేవు. ఎంతటి శారీరక మానసిక బాధలనైనా చిటికెలో నివారించగల ఆ వెచ్చటి ఊర్పులను ఎలా మరచిపోగలడు తాను? ఆ స్పర్శ, ఆ పలకరింపు, ఆ అనురాగం, ఆ లాలన వాడికింకా జ్ఞాపకమే! తనకు తెలిసినంతవరకు ఆమె ముఖంలో నవ్వులు పూతలెత్తిన క్షణాలు అరుదు. ఎప్పుడైనా ఓ చిరునవ్వు ఆ ముఖంలో వెలిగినా, అది తనను గుండెలకు హత్తుకున్నప్పుడు మాత్రమే! అప్పుడైనా ఆ నవ్వులో సంతృప్తి తొణికేది కాదు. దైన్యమే తొంగిచూచేసిది.

మెత్తటి పొరిండ్లలో, పొత్తి కడుపులో, బాహువల్లరుల్లో తనని దాచుకుని ఎన్ని రాత్రులు మౌనంగా ఏడుస్తూ వుండేదో, ఎంత కన్నీళ్ళు కారుస్తూ వుండేదో?

తనకు బాగా గుర్తు. చోటు ఏదో తెలియదు. పచ్చటి పరిసరాలు. పైన నీలాకాశం. ఊరి పొలిమేరల్లోనే ఏ మామిడి తోటో అయి వుంటుంది. వనదేవతలా అమ్మ వుంది. ఆమెవెంట తానూ వున్నాడు. అమ్మను పొట్టన పెట్టుకోటానికొచ్చిన పులి కాబోలు -- పులిలా లేదు — గంధర్వరూపంలో వున్నట్టుంది — అమ్మతో చనువుగా మాట్లాడుతోంది. అమ్మ కలవపువ్వులా తెల్లగా నవ్వుతోంది. అమ్మ చెట్టుకొమ్మకు ఆనుకుని నుంచుని వుంటే, ఆ మాయరూపం వొంగి ఆమెను ముద్దెట్టుకుంది. చూశాడు తాను. కోపమొచ్చింది. వంగి రాయి తీసుకుని ఆ మాయగాడిమీదికి విసిరాడు. ఆ రాయి అమ్మ నుదుటికి తగిలింది. బొట్లుబొట్లుగా కారుతున్న నెత్తురైనా తుడుచుకోకుండా ఆమె తనని కావిలించుకుని వెక్కివెక్కిఏడ్చింది.

తాను ఆమెను గాయపరిచాడన్న కోపంతో తనకు తగిన శాస్తి చెయ్యాలనుకుని వెళ్ళిపోయిందా?

"అమ్మా! తప్పయిపోయిందే! ఇంకెప్పుడూ కొట్టనే నిన్ను! మళ్ళా నా దగ్గరికొచ్చేయవే! నువ్వేకావాలమ్మా నాకు. నువ్వు తప్ప ఇంకేమీ వద్దమ్మా నాకు!" అంటూ ఎన్నిసార్లు మౌనంగా రోదించాడో రాముడు!

పల్లెచుట్టూ ఉన్న గుట్టల్లో కొండరాళ్ళ నీడల్లో, ఆకాశపు నీలిమలో, మామిడితోటల పచ్చదనాల్లో, అమ్మ నడయాడిన చెరువుకట్టలవెంట, దొరువులవెంట, పచ్చికబయళ్ళవెంట, ఊడలమర్రిమానులవెంట, కొండవాగులవెంట అమ్మకోసం ఎన్ని సాయంకాలాలు గాలించాడో!

తల్లి పొదుగులో స్వేచ్ఛగా తలదూర్చి పాలుతాగుతున్న లేగదూడల్ని చూచినప్పుడు పారవశ్యంతో నిలబడిపోయేవాడు.

తల్లిదండ్రులచేత చీవాట్లు తింటూనో, ముదిగారంతో తల్లిదండ్రుల్ని తిడుతూ కొడుతూనో పాటపిల్లలు కనిపించినప్పుడు వాళ్ళ భాగ్యానికి అసూయ పడిపోయేవాడు.

దారినపోతూ రోడ్డుప్రక్కన చింతచెట్టుక్రింద మజిలీ చేసిన ఏ పేదరాలో కొమ్మకు వేలాడదీసిన చీరమడతల్లో నిద్రపోతూ ఉలిక్కిపడ్డ తన బిడ్డకు అభయం పలుకుతూ అందుకున్న జోలపాట ఏ రాత్రివేళో చెవినపడగానే లేచి చక్కా వచ్చి ఆ దృశ్యాన్ని చూస్తూ రోడ్డు ప్రక్కన కూచునేవాడు.

అమ్మమ్మ వెతుక్కుంటూ వచ్చేదాకా!

రోజా నిద్రలేవగానే రోడ్డువేపు మాసేవాడు — అమ్మ వస్తున్నదేమోనన్న ఆశతో!


కాలం పాత రంగుల్ని కడిగేస్తుంది. కొత్త రంగుల్ని అద్దుతుంది. తల్లి రూపం, ఆమె తోడి అనుబంధం తాలూకు జ్ఞాపకాలు కాలప్రవాహంలో కొట్టుకుపోయాయి. పల్లెకు మైలుదూరంలో వున్న టౌనులో హైస్కూలులో చేరాడు రాముడు.

లేచిపోవడమంటే ఏమిటో అవగాహనకు వచ్చిన తరువాత, తల్లి అంటే అసహ్యమూ, కోపమూ, కసీ పుట్టుకొచ్చాయి వాడిలో. దాంతో అవమానం అంటే ఏమిటోకూడా అనుభవానికి వచ్చింది. లేచిపోయిందాని కొడుకు అని ఎవరైనా అవహేళన చేస్తే మాత్రం ఊరుకునేవాడు కాదు. దెబ్బలాటకు వెళ్ళి, చావగొట్టి చావుదెబ్బలు తినేవాడు. క్రమంగా వాడిలో అశాంతి పెరిగింది. దానికితోడు ఇంట్లో వాళ్ళ నిరాదరణ, అలక్ష్యం. మేనమామ, అత్త, మరదలు, అందరూ వాణ్ణి ఏవగించుకుని ఎత్తిపొడిచేవాళ్ళే. మాట చెల్లుబాటుకాని అమ్మమ్మ ఒక్కతే వాడికి అండాదండా.

జీవితగమనంలో పర్వతపంక్తికి మల్లే అడ్డుపడ్డ ఆత్మన్యూనతాభావం చదువు పాముల్లోకూడా వెనక్కి నెట్టేసింది వాణ్ణి. పదోతరగతి పరీక్షలు మూడుసార్లు రాశాడు. ఇంటర్ రెండో సంవత్సరంలోకి వచ్చేసరికి వయసు ఇరవై దాటింది. అమ్మమ్మకూడా అప్పుడే పోయింది. నైరాశ్యంలో కూరుకుపోయాడు రాముడు. నా అనేవాళ్ళింకెవరున్నారు తనకు? తిన్నావా లేదా అని అడిగేవాళ్ళెవరున్నారిక? తనగురించి ఎవరు పట్టించుకుంటారిక? వాడి చదువు ఆగిపోయింది.

"నీకేం తక్కువరా రాముడూ? ఈ ముసిలికట్టె ఇంకెన్నాళ్ళుంటుంది గానీ, నిన్ను కంటికి రెప్ప మాదిరిగా చూసుకునేందుకు రాజేశ్వరి ఉందిగదా? దాన్ని కట్టుకుని సుఖంగా వుండు" అని తన బుగ్గలు పుణుకుతూ వుండేది అమ్మమ్మ. ఆ ఆశకూడా కాడిగట్టిపోవడానికి ఎంతోకాలం పట్టలేదు.

రాముడికంటే మూడేళ్ళు చిన్నదైన రాజేశ్వరి బంగారు బొమ్మలా వుంటుంది. కానీ,



## ట్రాన్స్‌ఫర్

"మీ పక్కింటి గోవిందరావ్ ట్రాన్స్‌ఫర్ని ఆపుచేయించడానికి నువ్ విశ్వప్రయత్నాలు చేస్తున్నావా?... ఎందుకని?"

"అతను చాలా మొహమాటస్థుల్లే! అతను గనుక వెళ్ళిపోతే మేం కాఫీలు గట్రా సొంతంగా కాచుకోవాల్సి వస్తుంది.. మోటర్ వేయించుకోవాల్సి వస్తుంది.... సినిమాలు సొంత డబ్బుల్తో చూడాల్సి వస్తుంది... ఇంకా..."

—మోటూరి రాధ
(సికింద్రాబాద్)

అతనంటే ఆ పిల్లకు సుహృద్భావం లేదు. ఆత్మీయత లేదు. గౌరవంలేదు. కారణం లేకపోయినా చీటికీ మాటికీ చీదరించుకుంటూ వుంటుంది. ఏవగించుకుంటూ వుంటుంది. వాడు, వీడు అంటుంది దురుసుగా. కోపంతో ఉడుక్కుంటూ ముండాకొడకా, లమ్డీ కొడకా అని బూతులు తిడుతూ వుంటుంది. అలాంటి అవమానాలు ఒకటా రెండా? లెక్కే లేదు!

ఆ పిల్లనే కట్టుకుని తీరాలన్న తీవ్రవాంఛ రాముడికి లేదుగానీ, అతడు కలనైనా ఊహించని మలుపుతో తలగొరికి వెలేసినంత పనిచేశాడు మేనమామ. అన్ని విధాలా బాగుందనిపించిన మరో సంబంధం ఖాయం చేసుకున్నాడు.

రాముడి గుండె రగిలిపోయింది. నెగళ్ళకు మల్లే మండిపోయిన రెండు కళ్ళూ నిప్పులు రాల్చలేక, చేతకాని కోపంతో కన్నీళ్ళే చిమ్మాయి.

దీపాల ధగధగలతో పెళ్ళిపందిరి పట్టపగలులా ప్రకాశిస్తుంటే, క్రీనీడల్లోకి ఒదుక్కున్నాడతను. అతన్ని పలకరించినవాళ్ళు లేరు. తలచుకున్న వాళ్ళే లేరు.

రాజేశ్వరి వెళ్ళిపోయింది. అప్పగింతలవేళ కళ్ళనీళ్ళు పెట్టుకుని అమ్మా నాన్నల కాళ్ళకు మొక్కి వెళ్ళిపోయింది. పోతూ పోతూ, రాజేశ్వరి రాముడిదే అని అంచనా వేసిన ఊరిజనం చూస్తుండగానే కొట్టంలో గడ్డి తింటున్న గొడ్డును చూసినట్టు, దోసిట్లో చద్దినీళ్ళు పోయించుకుని తాగి మూతి తుడుచుకునే పేద్యాగాణ్ణి చూసినట్టు రాముడివేపు చూసింది. అత్తా అంతే! మామా అంతే!

తనకు దిక్కులేకపోవడమేనా, ఈ పరాభవాలన్నిటికీ కారణం?

ఇంటిపట్టున ఉండడమే మహాభారమైపోయిందతనికి. వరపురుగు కంటబడకుండా చాటుగా స్వేచ్ఛగా తనివితీరా ఏడవడానికి ఊరవతలి గుట్టల్లో సంచారం మొదలెట్టాడు. చలనం లేని రాతిగుండ్లనుద్దేశించి, "అమ్మా! ఒసే పాషాణమా! ఎక్కడున్నావే నువ్వు? ఏమైపోతివే? నువ్వు చచ్చినావో బతికే వున్నావో, నన్నూ నీతో తీసుకుపోయి వుండరాదా? కన్నదానివి నువ్వే భరించలేకపోతే, ఈ భూదేవిమాత్రం ఎట్లా భరిస్తుంది నన్ను?" అంటూ పటపటా పండ్లు గీటాడు. అమ్మమ్మను తలుచుకుని కుమిలి కుమిలి ఏడ్చాడు.

చుట్టూ — జీవచైతన్యం. చల్లగాలి. ప్రాణస్పందనలే శ్రుతిలయలై రవళించే స్వర తరంగ సంచలనం. నింగీ నేలా ముట్టడించి పంచేంద్రియాలను సురలాలసలో ముంచెత్తే సుందరప్రకృతి చమూసమూహం. ఇన్నివున్నా, లోకంలో ఏమీ లేదనిపించింది రాముడికి.

ఏముంది ఈ భూమిపైన? తల్లిలేదు. తండ్రిలేదు. అవ్వలేదు. చుట్టాలు వుండీ, లేరు. ఒక మమకారం లేదు. ఒక అనునయం లేదు. ఆదరణ లేదు. కంటికి ఒక చిరునవ్వైనా కానరాదు. చెవికి ఒక మెల్లని పిలుపు సోకదు. ఒళ్ళు నిమిరి, నలిగిన గుండెను సేదదీర్చడానికి చల్లని స్పర్శలేదు. ఏమి లోకమిది? నిర్జీవ గోళమిది! ఈ బతుకొక శాపగ్రస్త శిల!... జీవితంపట్ల విరక్తి

పుట్టింది రాముడికి.

ఈ దశలో అతడి మొహంమీద చిటికెడు పుప్పొడి చల్లింది అరుణ.

చామనచాయతో సన్నగా వున్న అరుణ అతడికంటే ఏడాది చిన్నది. తన రెండు బక్క గోవుల్ని మేపుకోటానికి చింపిరి జుత్తుతో, చిరిగిన బట్టల్తో, చేత బెత్తంతో గుట్టల్లోకి వస్తూ వుంటుందామె.

ఉప్పునీళ్ళు చల్లి వేయించిన పెసరగింజల్ని పైటకొంగులోంచి తీసి నములుకుంటూ వచ్చి దొరువుదగ్గర రాముణ్ణి చూసి ఆగింది. "ఇట్లా యాడికొచ్చినావు రామూ?" అని పలకరించింది.

దొరువులోకి గులకరాళ్ళు విసురుతూ కూర్చున్న రాముడు బదులు పలకలేదు. దూరంగా వెళ్తున్న ఆవుల్ని మళ్ళించుకొచ్చి అతడికి నాలుగడుగుల దూరంలో కూర్చుంది అరుణ.

"రాజేశ్వరికి మొగుడివి నువ్వే అని ఊరంతా అనుకుంటావుంటే, ఇట్లజేసినాడేంది మీ మామ?" అంది.

"దానికీ నీకూ ఈడూ జోడూ ఎంత బాగుండేదో! రంపూ రచ్చా పెట్టుకునే ధైర్యం నీకుంటేగదా? లేకపోతే ఆ పెండ్లి జరిగేదేనా?" అంది మళ్ళీ.

"నాకెందుకాపీడ? ఆ పొగరుబోతును కట్టుకోకపోతే లోకంలో వేరే పిల్లే లేదా?" అన్నాడు రాముడు కోపంగా.

ఓ క్షణం మౌనంగా అతడి ముఖంలోకి చూసింది అరుణ. చిరునవ్వు నవ్వింది. "పోన్లే! ఎక్కణ్ణో ఒకచోట వుండే వుంటుంది ఆ అదృష్టవంతురాలు" అంది.

అసహనంగా పైకి లేచాడు రాముడు.

"యాడికి?" అంది అరుణ.

"యాడికైతే నీకెందుకులే!" అంటూ అడుగు ముందుకేశాడు.

"ఇందా రామూ! పెసలు కమ్మగా వుంది" అంటూ చెయ్యి చాపింది అరుణ. అతడు ఆగలేదు. కనుమరుగై వెళ్ళిపోయాక, "తీసుకుని వుంటే ఏం పోయేది? పాపం, ఏమనుకొనిందో ఏమో?" అనుకున్నాడు.

పొద్దుగుంకుతున్నవేళ రైలుకట్ట పక్కన




## ప్రెగ్నెంట్ డెత్స్

స్వాతంత్ర్యం వచ్చి 43 సంవత్సరాలు దాటుతున్నా ఈనాటికీ దేశంలోని ప్రజలందరికీ వైద్య సదుపాయాల్ని అందించలేకపోతున్నందుకు మనం సిగ్గుపడాలి. మన దేశంలో ఏటా లక్షమంది స్త్రీలు గర్భిణీ సమయంలో వచ్చే వ్యాధులవల్ల చనిపోతున్నారు. ఒకవేళ అభివృద్ధి చెందిన దేశాలలో ఉండే వైద్య సదుపాయాల్ని వీరికి అందిస్తే మరణాల సంఖ్య రెండువేలకు తగ్గించవచ్చుని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారులు అంటున్నారు. మరి మన ప్రభుత్వాధినేతలకు ప్రజల మీద ఎప్పటికి నిజమైన శ్రద్ధ వస్తుందో కదా.

—ఆర్వీయస్

పాడుబడ్డ బావిచుట్టూ వేలాడుతున్న పిచ్చుక గూళ్ళకేసి చూస్తూ బండమీద కూర్చున్నాడురాముడు. దూరంగా రైలుకూత వినిపిస్తుంటే, పగ్గాలు చేతబట్టుకుని, నెత్తిన పుల్లల మోపు పెట్టుకుని అక్కడికొచ్చింది అరుణ.

"చీకటైపోతావుంది" అంది, "ఇంకా ఇక్కడేం పని, ఇంటికి బయల్దేరక?' అనే అర్థంవచ్చేలా.

ధణధణమంటూ రైలు వెళ్ళిపోయింది.

"ఊరిదాకా తోడు రాకూడదూ?" అంది అరుణ భయంగా.

"ఇదేమన్నా అడివా? పులొచ్చి పైనబడ దుగానీ, పో!"

"చెరువు కట్టమీదనే వుంది పులి"

"నాతో తమాషాలొద్దు"

"అక్కడ వీరాసామి నాకోసరమే కాపుగాస్తా వుండాడు రామూ! నేను ఒంటిగా కనబడితే తిమురుమాటలు మాటాడతాడు, రోతముండాకొడుకు! ముందో వెనకో ఎవరన్నా వుంటే, తోక విప్పడు. రా రామూ! ప్లీజ్!"

అయిష్టంగా పైకి లేచాడు రాముడు. ఆమె ముందు వెళ్తుంటే, నాలుగు బారల వెనకాల అతను నడిచాడు.

మర్నాడు మళ్ళీ తారసపడిందామె. ఆమె కళ్ళు రెండూ రాముణ్ణే వెంటాడుతున్నాయి. ఎండలేదే. ఆకాశం ముసిరేసింది. మబ్బులు కిందామీదా పడి దొర్లుతున్నాయి. గాఢపరిష్వంగాల ఒత్తిళ్ళతో ప్రిదిలిపోతున్న పదుమదనంగా సాంద్రమేఘాలు వుండివుండీ మూలుగుతున్నాయి.

గుట్ట మొనమీదికి ఎక్కి వెళ్ళాడు రాముడు. అవతలివైపున గోడకుమల్లే నిటారుగా జారిపోతోంది కొండపార్శ్వం. కింద అరవై అడుగుల లోతున లోయ. దొర్లించిన బెల్లపు ముద్దల్లా కనిపిస్తూ లోయనిండా పరుచుకున్న నిలువెత్తు రాతిగుండ్లు! ఇక్కణ్ణుంచి దూకేస్తే? బతుకు బరువంతా దిగిపోతుందికదా!

"అమ్మా!" అని కేకపెట్టాడు సరదాగా

"అమ్మా..." అంటూ ప్రతిధ్వనించింది లోయ.

"అవ్వా?" అన్నాడు బిగ్గరగా.

నేలమీదికి దిగుతున్న జలదాలు ద్రవించి గుట్టలమీదికి దించిన నీలి తెరలు "అవ్వా" అంటూ మారుమోగాయి.

రివ్వున చల్లటిగాలి.

టపటపమంటూ వానచినుకులు.

"రామూ!" అంటూ మృదువైన పిలుపు.

తిరిగి చూశాడు. వెనక నిలబడి వుంది అరుణ.

"ఏంజేస్తావుండావిక్కడ?"

బదులివ్వకుండా కోపంగా చూశాడతను

"వానొచ్చేస్తావుంది. భయంగాలేదూ? పోదాంపద!"

ఆ మాటతో బాటు ఆకాశం కరిగి కూలిపోయినట్లు దబదబా దూకేసింది వాన

రాముడు కదల్లేదు. ఆమె అతని చేయి ఒడిసి పట్టుకుని గబగబా ముందుకురికింది. ఇద్దరూ పరుగందుకున్నారు. పది బారలకే చెరువులో దూకి పైకిలేచినట్టు తడిసి

ముద్దయిపోయారు.

"ఆ గుండుకిందికి పోదాం పద!" అంది అరుణ.

గుండుకింద ఒదిగి మంచున్నా, వాన వాళ్ళను విడిచిపెట్టలేదు. పోలోమని పరుగెత్తుకొచ్చి ఇసుకతిన్నెల్లో కుప్పించి దూకే కుర్రమూకలా వాళ్ళమీద విసురుకుపడుతోంది. గుండుకు అవతలివైపున ముళ్ళచెట్లు లిష్ఠవేసుకున్నందున అక్కణ్ణించి మరి కదల్లేకపోయారు వాళ్ళు. ఒకరి చేతుల్లో ఒకరు. ఒకరి స్పర్శలో ఒకరు. ఒకరి ఒత్తిళ్ళల్లో ఒకరు. ఒకరి ఆచ్ఛాదనలో ఒకరు. ఒకరిలో ఒకరు. వెచ్చగా, హాయిగా, ఆనందంగా, అయోమయంగా, మత్తుగా, ఏదో గమ్మత్తుగా, ఇష్టంగా, అయిష్టంగా, భయంగా, నిర్భయంగా!

మరో అరగంటకు వర్షం ఉధృతి తగ్గింది. అతడి కౌగిలి విడిపించుకుని దూరంగా జరిగిందామె. మందలింపుగా అతడి కళ్ళలోకి చూసింది. చెంపమీద చిన్నగా కొట్టి ఫక్కున నవ్వి కిందికి పరుగుతీసింది.

గుండెలోపల అప్పుడప్పుడే పూత తొడుగుతున్న లేలేత ఇంద్రచాపపు విశ్శబ్ద దరహాసాలు చెవిని సోకి సంభ్రమ చకితుడయ్యాడు రాముడు.

ఆ మరునాడు మళ్ళీ గుట్టల్లోకి వెళ్ళాడతను. ఈసారి కేవలం ఆమెకోసమే వెళ్ళాడు. తలకు నీళ్ళు పోసుకొచ్చింది అరుణ. ఉతికిన చీర కట్టుకుంది. తలలో ఓ ఒంటరి గులాబీ. చేతిలో ఏదో నవల. అందంగా, ఆకర్షణీయంగా ఉందామె.

దూరదూరంగా తిరుగాడుతున్నా, ఒకర్నొకరు గమనిస్తూనే వున్నారు. గుట్టచాటున ఓ చిన్న బయలులో ఆవుల్ని మేతకు వదిలింది అరుణ. కొండరాళ్ళు ఒకదానిమీదొకటి తూలిపడి సారంగంలా ఏర్పడిన నీడచాటుకు వెళ్ళి పుస్తకంలోకి చూస్తూ కూర్చుంది.

రాముడు చిన్నగా ఆ బండల సందుల్లోకి వెళ్ళి ఆమె ఎదుట మౌనంగా మంచున్నాడు



. పుస్తకంలోంచి కళ్ళెత్తి అతడి ముఖంలోకి చూసింది అరుణ. "ఏం రామూ?" అంది ప్రసన్నంగా.

దగ్గరగా వెళ్ళి కూర్చున్నాడతను. "ఎందుకిట్ల నా చుట్టూ తిరగతా వుండావ్ మూడు దినాలుగా? అడుగడుక్కీ ఎందుకు నాకడ్డమొస్తా వుండావు? నా మానాన నన్ను వుండనియ్యవా?"... ఆ గొంతులో దైన్యం.

సాదరపూర్వకంగా చిరునవ్వు నవ్వింది అరుణ. "రామూ! ఈ గుట్టల వెంటా పుట్టలవెంటా నువ్వు తిరుగతా వుండేది ఎందుకో నాకు తెలియదనుకున్నావా?"

తలొంచుకున్నాడు రాముడు.

అతడి భుజంమీద చెయ్యివేసిందామె. "ఈ లోకం వద్దనుకుని వొదిలేసిపోయే వయస్సా రామూ ఇది? ఈడ కొండంత కష్టాలే కాదు, గోరంత సుఖాలుకూడా వుండాయి రామూ! సుఖాల విలువ పెంచేదానికే కష్టాలుండేది"

ఎంత ఓదార్పు! అతడి గుండె ఊగిసలాడిపోయింది. చప్పున ఆమె చేతినందుకుని కృతజ్ఞతాపూర్వకంగా కళ్ళకద్దుకున్నాడు. ఆ చేతిని ముద్దెట్టుకున్నాడు. ఆర్తితో ఆమె ఒడిలోకి వాలాడు. ఆమెను అక్కువ చేర్చుకున్నాడు. లావాలా తనలో కుతకుతలాడుతున్న రకరకాల తాపాలన్నింటినీ వదిలించుకోవడానికి ఆమెనొక వాహికగా మలచుకున్నాడు. దేనికీ అడ్డుపెట్టలేదు అరుణ. అతని తలను తన గుండెలకు హత్తుకుంది ఆప్యాయంగా. ఒకరి హృదయాన్నొకరు పుస్తకంలా విప్పి చదువుకున్నారిద్దరూ

వాళ్ళ కలయికతో ప్రపంచం పురిటిపాపలా క్యారుక్యారుమంటూ కదలాడింది.

నేల పొరల్లో చలిచెలమలూరడం, చివుళ్ళు తొడగడం, పూతలెత్తడం, గాలితో గుసగుసలాడడం, ఎండ చేతి చక్కిలిగిలికి కిలకిల కిలనవ్వడం ఆ క్షణంలోనే ఆరంభమైనాయి. అంతకుముందు ఎక్కడున్నాయ్ ఈ ప్రపంచపు వింతలన్నీ?

పరువంలో మదనభోగం! లేడికి లేచిందే పరుగన్నట్టుగా రోజులు వేగాన్ని పెంచుకున్నాయి, పులకరింతలతో పలవరింతలతో!

ఓరోజు రచ్చబండమీద ఒంటరిగా కూర్చున్న అరుణ తండ్రి సాంబయ్య వీధిలో కనిపించిన రాముణ్ణి చూసి పలకరించి లేచివచ్చాడు. ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ ఊరికి కాస్త ఎడంగా తీసుకుపోయి అక్కడ చెప్పాడు అసలు విషయం.

"చూడు నాయనా! కూలిజేస్తే కుండగాలె, లేకపోతే కడుపుగాలె అనే బతుకులు మావి. నీ మామ అడుపాజ్జల్లో ఉండే బతుకు నీది. మనకెట్ల కుదురుతుంది చెప్పు? తల్లిలేని పిల్ల అది. నేను దాని అయ్యనే అయినా, నా మాటకు మతింపులేదుకదా? ఇంటి పెత్తనమంతా దాని సవితల్లిదే! అరుణను వీరాసామికిద్దామంటా వుందది

ఆ మాటకింక తిరుగే లేదు. నేను నోరుమెదపలేకుండా వుండానంటే, దానికి వేరే కారణం కూడా వుంది. ఆ వీరాసామిదగ్గర నేనెప్పుడో అప్పు దీసుకుంటి. వడ్డీతో కలిపి పదివేలయిందంటాడు. లేకలేక ఇన్నాళ్ళకు పెండ్లిమీదికి మనసుపోయిందా మనిషికి. అరుణకోసరం ఆరాటపడిపోతావుందాడు

అప్పుదీర్చే స్థితిలో లేను నేను. కాదూ కూడదూ అంటే నా అయిదు గుంటల కయ్యా దక్కకుండా పోతుంది. ఈ అరగ దుపు తిండికూడా వుండదు మళ్ళా. నువ్వంటే నాకిష్టంలేదనికాదు. మీ మామ ఒప్పుకుంటాడా? కట్నం వద్దనగలడా? నువ్వు సిద్ధపడినా వీరాసామి పీడ ఒకటుందికదా నాకు? ఒక్క పదివేలు నా చేతిలో వుంటే మా ఆడదాన్ని నోరుమూసుకోమనేవాణ్ణే! ఇదంతా జరిగే పనికాదు రామూ! అరుణను మరచిపో! ఆడపిల్ల బతుకుతో ఆడుకోవద్దు''

అదునులో పెళ్ళి జేసుకుని వుంటే, అరుణంత కూతురు వుండేది వీరాసామికి. ఆడదాన్ని ఏలుకోటానికి మగతనంకంటే మగవాడి ధనమే ముఖ్యమని భావించిన వీరాసామి సంపాదనమీద పడ్డాడు. ఒక ఇంటివాడు కావడానికి చాలినంత ధైర్యం ఇప్పుడొచ్చిందన్నమాట అతడికి.

తనకొక పదివేలు కావాలని అడిగాడు రాముడు మామను.

''పదివేలా!'' అన్నాడాయన ఆశ్చర్యంగా. ''ఎందుకూ?''

ఏమని చెప్పాలి?

''పదివేలంటే పదిరూపాయలనుకుంటివా? మీ నాయన గంటు ఏముంది నా దగ్గర?''

''మా అమ్మ నగలుండాయిగదా?''

అలాంటి మాటంటే పుండుమీద కారం చల్లినట్టుండదూ? ''మొగోడైపోతివిగదరా? ఏమైనా అంటావు! నిన్నుసాకి సంతరించి చదువుచెప్పించిన వట్టమంతా లెక్కేసుకుంటే, మీయమ్మ నగలు ఏమూలకొస్తాయి? ఏదో నాలుగు రాళ్ళు సంపాయించి నాచేతికిచ్చి రుణం తీర్చుకునేదిపోయి, విశ్వాసం లేకుండా మాట్లాడతావా? తిన్నింటి వాసాలు లెక్కబెట్టేదంటే ఇదేగదా?''

ఏం చెయ్యాలో తోచలేదు రాముడికి.

గుట్టదగ్గర కనిపించినప్పుడు చెప్పింది అరుణ. ''రామూ! కడప దాటితే కాళ్ళు విరగ్గొడ్తాననింది మా పిన్నమ్మ. నీకు చెప్పి పోదామని వొస్తి. శుక్రవారం రాత్రికి వక్కాఆకూ మార్చుకుంటారంట!''

ఏం చేద్దామని ఆలోచించారు ఇద్దరూ.

''ఒకపనిచేద్దాం'' అంది అరుణ. ''తిరపతికిపోయి దేవుడిదగ్గర పసుపుతాడొకటి మె



క్షమ

''మీ వారు నువ్వెన్ని తప్పుచేసినా క్షమించేస్తుంటారా? అబ్బ ఎంతమంచివారు!?'' ఆశ్చర్యంగా అంది వరలక్ష్మి.

''గాడిద గుడ్డు! క్షమించక ఛస్తారా? క్షమించకపోతే నేను చావనూ?'' నవ్వుతూ అసలు విషయం చెప్పింది ఆండాళ్ళు.

—మోటూరి రాధ
(సికింద్రాబాద్)

ళ్ళో కట్టుకుని వచ్చేస్తే?..."

"ఐడియా బాగానే వుంది... మరి..."

"దుడ్లు సంగతా? నా దగ్గరుందిలే ఇన్నూర్రూపాయలు! పోతాం, వచ్చేస్తాం. ఇంకేముంటుంది ఖర్చు?"

"సరే!"

ఆ రాత్రి ఊరు నిద్రపోతుండగా ఎవరికి వారు నడీ చప్పుడూ లేకుండా బయలుదేరి రోడ్లో కలుసుకుని మూడు గంటలకల్లా రైల్వే స్టేషను చేరుకున్నారు. మూడున్నరకొస్తుంది తిరుపతి వెళ్ళే రైలు. రెండు టిక్కెట్లు కొనుక్కుని ప్లాట్‌ఫారం చివర చీకట్లో బెంచీమీద కూర్చున్నారు.

మూడున్నర అయింది. రైలురాలేదు. వాకబు చేస్తే రైలు గంట ఆలస్యమన్నారు. గుండెలు వేగంగా కొట్టుకుంటుండగా గంట నాలుగయింది, ఐదయింది. భళ్ళున తెల్లవారిపోతుండగా వచ్చి ఆగింది రైలు. తొట్రుపడుతూ కంగారుగా పైకి లేచారిద్దరూ.

గుండెలు జల్లుమన్నాయి. సాంబయ్య దంపతులు, వీరాసామీ, అతడు కాలితో చెయ్యమన్న పనిని చేతితో చేసే నలుగురు విధేయులూ ప్రత్యక్షమై వారిని చుట్టుముట్టేశారు. తిరగబడి ఫలితం లేకపోయింది.

ఒకవైపు సవతితల్లి నానా కారుకూతలూ కూస్తూ చెడామడా బాదుతూ వుంటే, కూతుర్ని బరబరా లాక్కుపోయాడు సాంబయ్య.

వాళ్ళను ముందుగా వెళ్ళిపోనిచ్చి, తన మనుషులు రాముణ్ణి చొక్కా కాలరు పట్టుకుని గుంజుతూ ముందర వెళ్తుంటే గంభీరంగా వెనక నడిచాడు వీరాసామి.

పల్లె సమీపించగానే కోపంతో రెచ్చిపోయాడతను. "తప్పుడు నాకొడకా! నేను ఒప్పందం చేసుకున్న పిల్లను కిడ్నాప్ చేస్తావా? ఎన్ని గుండెల్రా నీకు? నీతీజాతీ లేని నాకొడకా! నిన్ను ముక్కలు ముక్కలుగా నరికేస్తా్రాయ్, నీకు సపోర్టు ఎవడొస్తాడో రమ్మను..." అంటూ తన ఇంటిదాకా పిడికిళ్ళతో పొడుస్తూ, కాళ్ళతో తన్నుతూ తీసుకుపోయాడు.

ఇంటిముందర చెట్టుకు కట్టేయించి బెత్తంతో చావబాదాడు. "ఇంత మదమా నీకు? ఆంబోతు మాదిరిగా నీ ఇష్టారాజ్యం అనుకుంటే, ఊర్లో ఆడపిల్లకాయలు వుండాల్నా వన్లేదా? ఏ పెద్దమనిషొస్తాడో రమ్మను న్యాయానికి! నా పదివేలు నాకిచ్చి, పిల్లను నీతో పంపే పెద్దమనిషెవడన్నా ఊర్లో వుంటే రమ్మన్రా!" అంటూ బసులుకొట్టాడు.

ఎవరూ రాలేదు. డబ్బు మిగుల్చుకున్నవాడు వీరాసామి. ఊళ్ళో ముప్పాతికమంది అతడితో అవసరం వున్నవాళ్ళే. రాముడి మామ అటువైపు తేరిపార చూడలేదు. ఎవరో వెళ్ళి చెబితే, "పోకిరీ చేష్టలు చేస్తే ఎవరుమాత్రం ఊరుకుంటారు? వీడితో మాకొచ్చి పడింది చావు!" అనేసి ఊరకుండిపోయాడు.

సొమ్మసిల్లిపోయాడురాముడు. ఆఖరికి పొద్దు పడమరకు తిరుగుతుండగా సాంబయ్య వచ్చి, "చేసిన శాంతి చాల్లే వీరాసామీ! చస్తే మన పీకలమీదికొస్తుంది. వాడి దోవన వాడు పోతాడులే!" అని బతిమాలి బామాలి

కట్లు విప్పాడు. రచ్చబండదాకా నడిపిస్తూ "ఒరే రామయ్యా! ఎందుకురా ఈ తిప్పలు నీకు? దిక్కూ మొక్కూ లేనోడికి తెంపరితనం తగదురా! చూస్తివిగదా, ఎవడొచ్చి చెప్తాడు న్యాయం? ఆ పదివేలు నా చేతిలో వుంటే వేరే పెద్దమనుషులెందుకిక? ఎవరికేది ప్రాప్తమో అంతే! జరిగిందంతా మరచిపో!" అని సముదాయించాడు. రచ్చబండమీద కూచోబెట్టి వెళ్ళిపోయాడు.

ఒంటికి గంట కొట్టగానే బడిపిల్లలంతా వొచ్చి రచ్చబండ ముందర ముసురుకున్నారు. చిరిగిన చొక్కాతో, నలిగిన ప్యాంటుతో, చెదిరిన జుట్టుతో, దెబ్బలతో వాచిన ముఖంతో జిడ్డు ఓడుతున్న రాముణ్ణి చూస్తూ గుసగుసలాడుకుంటూ నిశ్శబ్దంగా నుంచున్నారు.

చివుక్కున పైకిలేచాడు రాముడు. టౌనువైపు నడక సాగించాడు. అతడి శరీరమూ, మెదడూ రెండూ దిమ్మెక్కిపోయి స్థాణువులైపోయాయి. రైల్వేస్టేషన్ చేరుకున్నాడు. ప్లాట్‌ఫారం గడియారంలో గంట నాలుగయింది. స్టేషన్‌లో అయిదు నిమిషాలసేపు ఆగి అప్పుడే ముందుకు కదిలిన ఎక్స్‌ప్రెస్ రైల్లోకి చొరబడ్డాడు.

సెకండ్‌క్లాస్ బోగీ అది. తలుపు బార్లా తెరిచి ఫుట్‌బోర్డు దగ్గరనుంచున్నాడు రాముడు. రైలు వేగం పుంజుకుంది.

తాను ఏలుకున్న రంగుల రాణివాసాన్ని చీకటికి నొదిలెయ్యబోతోంది ఎండ. అక్కరకురాని అనుచరగణంలా ప్రపంచం వేగంగా వెనక్కెళ్ళిపోతోంది.

తలుపుతడుతూ మృత్యువు వాకిట్లో నిలబడ్డాడు రాముడు. సుళ్ళు తిరుగుతూ నిండుగా పారే ఏరో, కొక్కిరాళ్ళు పరచుకున్న ఏ లోయో రాకపోతుందా? కళ్ళు మూసుకుని దూకేయాలి. ఆ అవకాశం రాకపోతే ఏదైనా స్టేషన్‌లో దిగి రైలు చక్రాలకింద తలపెట్టేయాలి. ఎవరొస్తారు తన శవంకోసం? తన చావుగురించైనా ఊళ్ళో వాళ్ళకి తెలియకూడదు. ఉదయం కొనుక్కున్న రైలుటిక్కెట్లను జేబులోంచి తీసి గాల్లోకి విసిరేశాడు. ఏ ఆధారమూ



## మంచులో శవాలు

ఇరవై అయిదు సంవత్సరాల క్రితం మాయమైన ఓ జంట కిందటి నెలలో కనిపించారు. అయితే వారు కన్పించింది ప్రాణంతో కాదు. పశ్చిమ జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు చెందిన ఈ జంట 1965లో ఆస్ట్రియాలోని ఓ మంచు పర్వతశ్రేణుల మీదకు వెళ్లారు. అప్పటినుంచి వారి జాడ తెలియలేదు. మంచుగడ్డల మధ్యలో గడ్డకట్టుకుపోయి వున్నవారి శరీరాల్ని ఈ మధ్యనే ఇటలీ సరిహద్దుల్లోని మంచుపర్వతం మీద 11 వేల అడుగుల ఎత్తున కనుగొన్నారు. వారి జేబులో వున్న కాగితాల ఆధారంగా వారిని గుర్తించారు. మంచులో కూరుకుని పోయి వుండడంతో వారి శరీరాలు కుళ్ళిపోలేదు.

—జూపిటర్

లేదింక!

చేతిమీద గుర్తుంది కదా? దీన్నేంచేయాలి?

మసక చీకట్లు కమ్ముకుంటున్నాయి.

"ఇదిగో అబ్బాయ్!" అంటూ ఓ పిలుపు వినిపించింది.

తల తిప్పి చూశాడు.

తలుపు దగ్గరగా ఉన్న అరలో నలభై నలభై అయిదేళ్ళ వయసున్న ఓ వ్యక్తి కూర్చుని వున్నాడు. స్ఫురద్రూపం అతడిది. దృఢశరీరం. ఫుల్‌షర్టు తొడుక్కున్నాడు. చేతిలో ఏదో మేగజైన్ వుంది.

"ఇలా వచ్చి కూచోరాదూ?" అన్నాడు.

తలతిప్పుకున్నాడు రాముడు.

మరికాస్సేపటికి భుజంమీద బలమైన చెయ్యిపడింది. తిరిగి చూస్తే, అతనే! రాముణ్ణి మెల్లగా వెనక్కిలాగి తలుపు మూశాడు. బోల్టులన్నీ బిగించాడు.

"ఇక్కడెందుకు నిలబడతావ్, రైల్లో ఇంత చోటుండగా?" అంటూ చెయ్యిపట్టుకుని సీటు దగ్గరికి లాక్కుపోయి కూచోబెట్టాడు. ఇంకెవరూ లేరు ఆ అరలో. బోగీలోకూడా జనం పలచగానే వున్నారు.రాముడి తీరుచూసి అతడికేదో అనుమానం తగిలినట్లుంది.

"ఏఊరుమీది? ఎందాకా వెళ్తున్నావ్?" అని అడుగుతూ చెయ్యి వదిలిపెడుతుంటే ఆ చేతిమీది పచ్చ అతని కళ్ళబడింది.

ఒకటి రెండు క్షణాలు దాన్ని కన్నార్పకుండా చూసి, రాముడిముఖంలోకి దృష్టి మరల్చి, "ఏమిటది? నీ పేరా?" అడిగాడు.

"కాదు. మా అమ్మపేరది. ఎప్పుడో చచ్చిపోయిందది"

"నీపేరు?"

"రాము"

ఆయన మళ్ళీ మాట్లాడలేదు. పుస్తకంలోకి చూడలేదు. కిటికీవైపు తల తిప్పలేదు. ఎదురుగా కూర్చున్న రాముణ్ణి సాలోచనగా చూస్తూ వుండిపోయాడు.

ఏదో స్టేషన్‌లో రెండు నిమిషాలు ఆగి మళ్ళీ కదిలింది రైలు. టిక్కెట్లు ఎగ్జామిన్ చేస్తూ కండక్టరొచ్చాడు. లేచి నుంచున్న రాముణ్ణి చొక్కాలాగి కూచోబెట్టాడు అపరిచిత వ్యక్తి. తన టిక్కెట్టు చూపించి, రాముడికి కూడా రశీదు రాయించి డబ్బు చెల్లించాడు.

కండక్టరు వెళ్ళిపోయాక, "నాకెందుకు కొన్నారు టిక్కెట్టు?" అన్నాడు రాముడు అసహనంగా.

"రాము... అదేకదూ నీపేరు? నూడురాము! లోకంలో ఏ బంధువు దగ్గరికైనా వెళ్ళగలిగినంత స్వేచ్ఛగా చొరవగా నా ఇంటికొచ్చే హక్కు నీకుంది" అన్నాడాయన గంభీరంగా.

"లోకంలో బంధువులెవరూ లేరు నాకు. ఎవరుమీరు?"

"తెలుసుకుంటువులే, తొందరెందుకూ? నాపేరు పెంచలయ్య. ఇది చాలు ఇప్పటికి!" అంటూ చిరునవ్వు నవ్వాడు.

ఓ స్టేషన్‌లో వ్యవధి దొరికింది. ఇద్దరూ దిగివెళ్ళి క్యాంటీనులో భోజనం చేసివచ్చారు

"నువ్వు పడుకుని నిద్రపో, బాగా అలసిపోయినట్లున్నావ్!" అన్నాడాయన.

బెర్తుమీద పడుకున్నాడురాముడు. కళ్ళు మూతలు పడసాగాయి. రెండు మూడుసార్లు బలవంతంగా కళ్ళు తెరిచి పెంచలయ్యవైపు చూశాడు. పడుకోలేదాయన. ఏవో ఆలోచనల్లో మునిగిపోయి కూచున్నాడు.

ఎవరీయన? తనపట్ల ఈ ఆదరణ ఎందుకీయనకు?... ఒళ్ళుమరచి నిద్రపోయాడు రాముడు.

పెంచలయ్య తట్టి లేపుతుంటే గబుక్కున మెలకువ వచ్చిందతనికి.

"ఊరొచ్చింది. లే!" అంటూ సూట్ కేస్ అందుకున్నాడాయన.

సాగిపోతున్న రిక్షాలోంచి వీధిదీపాలవైపు ఓసారి చూచి ఆవులిస్తూ "టైమెంతయింది?" అన్నాడు రాముడు.

"రెండు"

ఓ పెద్ద మేడముందు రిక్షా ఆగడం, గేటు తెరుచుకుని ఆయన వెంట తాను లోపలికి వెళ్ళడం, కాలింగ్ బెల్ పిలుపుకి ఓ ముసలావిడ వచ్చి తలుపు తీయడం, "పడుకో ఇక్కడ" అని తనని ఓ గదిలో మంచంమీద దిగవిడిచి ఆయన హాల్లోకి వెళ్ళిపోవడం — నిద్రమత్తులో ఏదో కలగంటున్నట్లుంది రాముడికి.

హాల్లోంచి మాటలు వినిపిస్తున్నాయి.

"ఎవర్రా ఆ కుర్రాడూ?"

"ఓ నాలుగురోజులు మనింట్లో వుంటాడమ్మా!"

"వెళ్ళిన పనేమైంది? మళ్ళీ ఏమన్నా వాయిదా పెట్టాడా?"

"లేదులేవే! ఇచ్చేశాడు పూర్తిగా!... ఇదిగో డబ్బు!"

"నాచేతికెందుకులే! కోడలికియ్యి!... ఇదిగో అమ్మాయ్! వాడొచ్చాడు చూడూ!... ఏమిటో ఈ ఉద్యోగంతో ఊళ్ళు తిరుగుతూ బంగారంలాంటి పొలం అమ్మేసుకున్నావు. ఆ డబ్బైనా, ఇన్నిసార్లు తిరిగితేగానీ చేతికి రాలేదు. బ్యాంకులో భద్రంగా దాచుకోరా నాయనా!"

అంతలో గల్లుగల్లున మృదువైన నవ్వడి.



కాళ్ళకున్నవి వెండిగొలుసులో ఏమో, ఎవరో మేడమెట్లు దిగివస్తున్న చప్పుడు. సరస్వతీదే వి పలికినట్లున్న ఆడగొంతుక.

"ఏమండీ? ప్రయాణం బాగానే జరిగిం దికదా?"

వెయ్యి తంత్రులు మోగినంత అలజడి పుట్టింది రాముడి గుండెలో. ఆ చివరిజాము న పూలరేకుల జడివానలా అతణ్ణి కప్పేసిన నిద్రాసౌఖ్యంలో ఎన్ని సంగీతాల బరువులో!

ఉదయం చాలా ఆలస్యంగా నిద్రలేచాడు రాముడు. బయటకు రావలసిన అవసరమే లేకపోయిందతనికి. అతిథులకోసం ప్రత్యేకిం చబడిందో ఏమో, వసతిగా వుంది ఆ గది. అటాచ్‌డ్ బాత్‌రూం వుంది.

ఓ ప్యాంటూ, ఓ చొక్కా తెచ్చి గదిలో పెట్టాడు పెంచలయ్య.

"స్నానం చేసి ఈ బట్టలు తొడుక్కో!"

ఆయన మళ్ళీ వచ్చిచూసి, "అరే! నా బట్టలు నీకు సరిపోయాయే!" అంటూ నవ్వాడు. "నాకున్నవన్నీ ఫుల్‌షర్ట్‌లే! బాగుం ది నీకు!... సరే, టిఫిన్ చేద్దాం రా!"

ఇద్దరూ వెళ్ళి డైనింగ్ టేబిల్ ముందు కూర్చున్నారు. చీరకొంగు అందంగా వేలా డుతుంటే ఓసారి తలెత్తి చూశాడు రాముడు . ఒళ్ళంతా నిండుగా కప్పుకున్న ఆ ఇల్లాలు ఎర్రటి మేనిఛాయతో దేవతా విగ్రహంలాగా వుంది. కళ్లు కిందికి వాల్చి ప్లేట్లలో ఇడ్లీలు పెడుతోంది. అతడి చూపులు కిందికి జారి ఆమె చేతులమీద, చేతి గాజులమీద నిలిచా యి.

ఇద్దరూ తినిలేచారు. గంట పది.

"ఓసారి అలా బజారుకెళ్ళొద్దామా?" అంటూ స్కూటర్ బయటికి తీశాడాయన.

"ఆఫీసుకేనా బాబూ?" అంది ముసలా విడ.

"కాదమ్మా! ఈ వేళకూడా ఆఫీసుకు సెలవుపెట్టాను"

రాముడు వెనకసీట్లో కూర్చుంటూ గోడకున్న నేమ్‌బోర్డు చూశాడు. 'పెంచల య్య, మండల్ రెవిన్యూ ఆఫీసర్' అని వుంది.

ఊరు కాస్త పెద్దదే! ఓ బట్టల దుకాణం వద్ద ఆగింది స్కూటర్.

"ఎందుకండీ ఇవన్నీ నాకు?" అంటు న్నా వినిపించుకోకుండా రాముడికోసం రెం డు జతల రెడీమేడ్ దుస్తులూ, బనియన్లూ, కట్‌డ్రాయర్లూ, జత చెప్పులూ, ఓ వాచీ కొన్నాడు పెంచలయ్య.

ఇంటికి తిరిగొచ్చేసరికి పన్నెండయింది. సరిగ్గా ఆ క్షణంలోనే ఆఫీసునుంచి సైకిల్ వేసుకుని అటెండరొచ్చాడు. నమ స్కారం చేసి "సార్! డి.ఆర్.ఓ.గారొచ్చా రు. ఆఫీసులో వున్నారు" అన్నాడు.

"అలాగా? వస్తున్నా వెళ్ళు!" అన్నాడు పెంచలయ్య.

"నువ్వు గదిలో కూర్చో రామూ! నేను వచ్చేదాకా ఎక్కడికీ వెళ్ళకేం?" అన్నాడు రాముడితో.

"నేనలా ఆఫీసుకెళ్ళొస్తాను" అన్నాడు భార్యతో.

"అమ్మా! ఆ అబ్బాయికి మనసు బాగోలేదు. ఒంటరిగా ఉండనివ్వు. అదీ ఇదీ

అడిగి మనసు ఇంకా పాడు చెయ్యకు'' అన్నాడు, ఇంటిముందర పూలపాదుల్లో తిరుగుతున్న తల్లితో చిన్నగా.

స్కూటరెక్కి వెళ్ళిపోయాడు.

ఓ గంట గడిచాక గది గుమ్మం దగ్గరకొచ్చి ''భోజనం చేద్దువుగానీ, రా బాబూ!'' అని పిలిచింది ముసలావిడ.

బల్ల దగ్గరికెళ్ళి కూర్చుని చొక్కా చేతులు పైకి మడుచుకున్నాడు రాముడు. అన్నం వడ్డించి ''ఏ ఊరునాయనా మీది?'' అని అడిగిందామె.

చెప్పాడు.

అప్పుడు వంటగది గుమ్మంలో ప్రత్యక్ష మైంది ఆమె కోడలు. తలెత్తి చూశాడతను. విశాలమైన కళ్ళు. ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి. అతడు తిని లేచేదాకా అక్కణ్ణించి కదల్లేదామె.

హాల్లో గోడలకు వేలాడదీసివ ఫొటోల్లోకి చూస్తూ కాస్సేపు గడిపాడు రాముడు. ఓ పెద్ద సైజు గ్రూప్ ఫొటో దగ్గర ఆగాడు. అందులో ముసలావిడా, ఆమె కొడుకూ, కోడలూ వున్నారు. మరో పద్నాలుగేళ్ళ అమ్మాయికూడా వుంది.

''ఈ అమ్మాయి ఎవరవ్వా?''

''ఇంకెవరూ? నా మనవరాలే! రామ జ్యోతి!''

''ఎక్కడుందీ?''

''స్కూల్ పిల్లల్తో కలిపి ఎక్స్‌కర్షన్ వెళ్ళింది. ఈ వేళో రేపో వస్తుంది''

రాముడు గదిలోకెళ్ళి కూర్చున్నాడు. కాస్సేపు పేపర్లోకి చూసి విసుగ్గా పక్కన పడేశాడు. అతడి మనసంతా అరుణమీదే వుంది. తనని తలచుకుంటూ ఏడుస్తూ వుంటుందేమో ఇప్పుడు! ఆమెలో లేనిపోని ఆశలు కల్పించాడు తాను. ఆమెను పాడుచేశాడు. ఆఖరికి వట్టేట్లో ముంచి వచ్చాడు. అప్రయోజకుడు తాను!

ఊళ్ళో ఓ శ్రీమంతుడి ఇంటికి ఎవరో స్వాములవారు వస్తున్నారనీ, రాత్రికి అఖండ భజన వుంటుందనీ, రాత్రి తెల్లవార్లూ అక్కడే వుంటాననీ, జాగ్రత్తగా వుండమనీ కోడలికి చెప్పి అపరాహ్ణంవేళే వెళ్ళిపోయింది ముసలావిడ.

సాయంకాలం ఆఫీసునుంచి అటెండర్



## ఫలం

''ఏమిటే లత? ఆ రౌడీ రాస్కెల్ నీకు లెటర్ రాశాడా? ఎంత ధైర్యం వాడికి? ఇంతకీ ఏం రాశాడేం?''

''నీ కడుపులో పెరిగే మన ప్రేమఫలాన్ని ఏం చేయాలనుకుంటున్నావ్ లతా? అని రాశాడే'' అంది దిగులుగా.

—కలవలపల్లి బాలసుబ్రహ్మణ్యం (కరీంనగర్)

వచ్చాడు. "అయ్యగారు రాత్రి ఆలస్యంగా వస్తారటండీ! చెప్పి రమ్మన్నారు" అన్నాడు.

ఇంట్లో ఎవ్వరూ లేరు. తనగదిలో తానూ, వంటగదిలో ఆవిడా.

ఏడున్నర కాగానే భోజనానికి పిలిచిందా మె. ఆకలి లేదన్నాడు. "కొద్దిగా తిందువుగా నీ రా!" అంది. లేచి వెళ్ళాడు.

కొసరి కొసరి వడ్డించింది. ప్రసన్నంగా చూస్తూ, చిరునవ్వులు చిందిస్తూ దగ్గరే కూర్చుంది. కంట్లో నలక పడ్డట్టుగా మాటి మాటికీ కొంగుతో కళ్ళొత్తుకుంది.

అన్నం తిని గదిలోకి వెళ్ళాడు రాముడు. మంచంమీద పడుకున్నాడు.

వంటగది సర్దడం పూర్తిచేసి నిడలా గదిలోకొచ్చిందావిడ. గబుక్కున లేచి మం చమ్మాడతను.

"కూర్చో" అంది. వెయ్యిపట్టి కూర్చో బెట్టి, తామూ అతడి ప్రక్కన కూర్చుంది. తల వాల్చుకుంది. బలవంతపు చిరునవ్వుతో "అమ్మా నాన్నా లేరా నీకు?" అంది.

"లేరు"

"అమ్మమ్మలూ, నానమ్మలూ?"

"మా అవ్వకూడా చచ్చిపోయింది"

ఆమె ముక్కుపుటాలు అదిరాయి. పెద వులు వణికాయి. కళ్ళెత్తి అతడి ముఖంలోకి చూచింది.

మరుక్షణం గుప్పున కరెంటు పోయింది. ఊరంతా, ఇల్లంతా, గదంతా చిమ్మచీకటి!

"అయ్యో దీపాలారిపోయినాయే!" అ న్నాడు రాముడు కంగారుగా.

ఆమె గబుక్కున అతడి చుట్టూ చేతు లువేసి పొదువుకుని ఒళ్ళోకి లాక్కుంది. ఒళ్ళంతా తడివింది. ముద్దులు కురిపించింది

"దీపాల్లేకపోతేనేం? దీపంలా నువ్వొచ్చావు కదా?" అంటూ గుండెలకు హత్తుకుంది.

చేపుకొచ్చిన పొదుగునుంచి జాలువారే క్షీరధారలకింద నిలబడినట్లుగా రాముడికి ఒళ్ళు గగుర్పొడిచింది.

"అమ్మా!"

"రామూ!"

"అమ్మా! నువ్వేనా? నిజంగా నువ్వేనా ?"

"ఔను రామూ! నేనేరా! నేనే!"

రెండు గుండెలూ పాలకుండల్లా దొర్లాడా యి. రెండు శరీరాలూ కన్నీటి గంగలో మునిగి తేలాయి. ఒకర్నొకరు తీగల్లా అల్లుకు ని తుఫానులా భోరుమంటూ ఏడ్చారిద్దరూ, బరువంతా కరిగిపోయేలా!


"అమ్మా! నా బాధలు ఏమని చెప్పను? నా భంగపాట్లు ఎన్నని చెప్పను? నన్నొదిలిపె ట్టి ఎందుకే వచ్చేసినావు?"

"నన్నుమన్నించురా తండ్రీ! కసాయిదా న్ని నేను. రాతిగుండె నాది! పాపం పుణ్యం ఆలోచించే వయస్సు కాదది. పెళ్ళయినప్పు డు నా వయస్సు పదిహేనేళ్ళే! మీ నాన్న మొహం చూసింది ఎన్నాళ్ళనుకున్నావ్? ఒక్క నెలరోజులే! శివయిపోయిందంటూ వెళ్ళినవాడు మళ్ళీ తిరిగిరానేలేదు. నాకు పదహారేళ్ళయినా నిండకుండా నువ్వు భూ మిమీద పడ్డావు. నువ్వే లోకమనుకున్నాను. నాలుగేళ్ళదాకా చంక దించలేదు నిన్ను. ఎంత అదుపులో పెట్టుకున్నా మనసు నామాట వింటేకదా? అప్పుడియన మనూ ళ్ళోనే తాసీల్దారాఫీసులో గుమాస్తాగా ఉండే

వారు. మన ప్రాంతంవాడుకాదు. ఒంటరిగా నే వుండేవాడు. స్నేహం కుదిరింది. కోరితే ప్రాణమైనా ఇచ్చే మనిషి. కాదవలేకపోయామ. రావవలేకపోయామ. కులాలు వేరు. తల్లీ, తోడబుట్టినవాడూ, బంధువులూ వచ్చినా ఒప్పుకోరు. అందుకే వొచ్చేశాము. తల్లిదండ్రులకు అనాధ అనిచెప్పి, వాళ్ళ అంగీకారంతోనే పెళ్ళిచేసుకున్నారు. నేను విధవననీ, నాకో కొడుకున్నాడనీ ఆయనకూ నాకూ తప్ప ఇంకెవ్వరికీ తెలియదీనాటికీ. ఈ నిజం చెప్పివుంటే పెళ్ళికి ఒప్పుకునేవాళ్ళు కారేమో? సుమంగళిగా ఆయన వెంట ఊళ్ళు తిరుగుతూ సుఖంగా వున్నానన్నమాట నిజమేకావచ్చు. కానీ నా కడుపులో వున్న దిగులు ఎవరికి తెలుస్తుంది? నిన్ను చూడాలని వున్నా, నీకోసం ఎలా రాగలను నేను? ఇప్పుడు నాకు ఎంత సంతోషంగా వుందో తెలుసా? నిన్నిలా చూస్తానని కలలోకూడా అనుకోలేదు. ఔనూ, నువ్వెలా వచ్చావిక్కడికి? అందరూ బాగున్నారుకదా? తన కూతుర్ని నీకిస్తానంటూ వుండేవాడు మీ మామయ్య. ఎలా వుందాపిల్ల?''

అక్కడ జరిగిన సంగతులన్నీ వివరంగ చెప్పాడు రాముడు.

ఆ చీకట్లో ఆమెగొంతు కోపంతో కంపించింది. ''తానొకటి తలచిన దైవమొకటి తలచునంటారు. అంత ద్రోహం చేశాడా? పోతే పోయింది వెధవ వగలు! నీకేం గతి లేదనుకున్నాడేమో? లక్షాధికారివిరా నువ్వు! గుట్టకింద గవర్నమెంట్ వాళ్ళిచ్చిన చేను మూడెకరాలుంది నా పేరుతో. అది నీదేకదా? ఇక మీదట దాని వ్యవహారమంతా నువ్వే చూసుకో. ఎంత అన్యాయమైన ఊరైనా ఒకరి ఆస్తిమీద మరొకరి పెత్తనాన్ని ఎవరూ మెచ్చుకోరు. అయినా ఇంత మెతకదనమైతే ఎలాగురా రామూ? మీరేమైనా చిన్న పిల్లలా? మేజర్లేకదా? నువ్వూ ఆ పిల్లా ఒక్క మాటమీదుండి తిరగబడితే, లోకమంతా ఏకమైనా మిమ్మల్నేమీ చేయలేరు. ఈ లోకంలో బతకాలంటే గుండెధైర్యం వుండాలి. మగాడివికదా నువ్వు! సరే ఈ సమస్యను డబ్బుతోనే పరిష్కరించుకుందాం! ఆరు




## భిక్షతో లక్ష

భిక్షమెత్తుకునే వారిలో కూడా లక్షాధికార్లు వున్నారనే విషయాన్ని హోమీవ్‌పూర్‌కు సమీపంలోని చర్ఖారి పట్టణంలోని ఓ భిక్షగాడు నిరూపించాడు. ఈ మధ్య అతడు రోడ్డుమీద చనిపోయి వుండడం పోలీసులు గుర్తించారు. ఆ శవాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో పోలీసులే రంగంలోకి దిగి అంత్యక్రియలు చేసారు. అయితే శ్మశానానికి తరలించేందుకు అతని చిరిగిన దుస్తుల్ని వెతగ్గా లక్షరూపాయల విలువచేసే వెండినాణేలు, ఆభరణాలు, ధనం దొరికాయట. పాపం అతడి దగ్గర అంత డబ్బుందని ఎవరికీ తెల్సి వుండదు. లేకపోతే ఎంతమంది అతడికి ఆత్మీయులయి వుండేవారో.

—జూపిటర్

మారైనా ఆ పిల్లను వదులుకోవద్దు...''

ఆనంద తరంగాలమీద తేలిపోతున్నట్లుంది రాముడికి. జీవితంలో ఇంత ఊరట, ఇంత సౌఖ్యం, ఇంత మనోధైర్యంకూడా లభ్యమవుతాయా అనిపించింది. తల్లి ఒడిలో పసిపాపలా నిద్రపోయాడతను.

కరెంటెప్పుడొచ్చిందో తెలియదు. పెంచలయ్య ఎప్పుడొచ్చాడో తెలియదు. అర్ధరాత్రివేళ మెలకువ వచ్చి చూస్తే, మంచంమీద తానొక్కడే వున్నాడు. హాల్లో సోఫాలో భర్త గుండెలమీద వాలి వెక్కి వెక్కి ఏడుస్తున్న తులసినీ, ఆమె వీపు నిమురుతూ అనునయిస్తున్న పెంచలయ్యనూ చూసి నిశ్శబ్దంగా మళ్ళీ మంచంమీదికి వాలాడు.

మర్నాటి సూర్యోదయంలో కొత్త కాంతులు కనిపించాయి రాముడికి.

తెల్లవారుజామునెప్పుడో ఎక్స్‌కర్షన్‌నుంచి తిరిగొచ్చిన రామజ్యోతి హాల్లోనే పడి నిద్రపోతోందింకా! అఖండభజన ముగించి ఆరు గంటలకు ఇల్లు చేరిన ముసలావిడ స్నానం చేసి, గ్లాసెడు కాఫీ తాగి ఇంటిముందర వరండాలో మేనువాల్చి గురక పెడుతోంది.

తులసి రాముడికి తలంటి నీళ్ళుపోసింది. ''ఈవేళ్టికి ఇరవై ఒకటి పూర్తయింది రామూ నీకు! ఈ రోజు నీ పుట్టినరోజు!'' అంది.

''నాకు తెలియదమ్మా!''

అతణ్ణి వంటగదిలోనే కూచోబెట్టుకుని, సూర్యప్రభలా వెలిగిపోతూ ఊసులాడుకుందామె. ఆమె కాలిమువ్వల మోతలో ఇల్లంతా సందడే!

పదిగంటలకు లేచి స్నానం చేసింది రామజ్యోతి. పాలరాతి బొమ్మలా వుంది!

''ఎవరు మమ్మీ ఈ అంకుల్?'' అని అడిగింది.

''అంకుల్ అంటావేమిటే? అంత పెద్ద వాడేం కాదులే! అన్నయ్యా అని పిలూ!''

మధ్యాహ్న భోజనాలయ్యాక రామజ్యోతి రాముడితో కేరమ్స్ ఆడుతూ కూచుంది. ''నీపేరురాము అనే తులసీరాం! మా మమ్మీ పేరేమో తులసి అనే రామతులసి. నా పేరేమో రామజ్యోతి! తమాషాగా వుందికదూ?'' అంటూ కిలకిలా నవ్వింది.

''అవునూ, ఏవిటీ నువ్వదోలా స్లాంగ్‌గా మాట్లాడుతున్నావ్? ఏ జిల్లా మీది?'' అంది హేళనగా.

''చాల్లే! వూరుకోవే! నువ్వేమో పెద్ద అమెరికానుంచి ఊడిపడ్డట్టు!'' అంది తులసి నవ్వుతూ.

ఆ రాత్రి ఎనిమిది గంటలప్పుడు ఆ ఇంట్లోంచి బయలుదేరి వెళ్ళిపోతున్న సందర్భంలో తల్లిని ఓసారి ముద్దెట్టుకుందామనిపించింది రాముడికి. నలుగురినదుమా దొరికే భాగ్యమా అది? ఎంత గుట్టూ గోప్యం అవసరమో కొన్ని నిజాలకి! ఆవేశాలు అదుపు తప్పితే బతుకుల రంగులు వెలిసిపోతాయి! ''పోయివస్తా''నంటూ చాటుగా చెల్లిని ముద్దెట్టుకున్నాడు. ''ఛీ!'' అంది రామజ్యోతి.

తులసి సూట్‌కేస్ అందించి, తగ్గుగొంతుకతో ''ఇందులో నీ బట్టలు పెట్టాను. మీ నాన్న మూలంగా వచ్చిన డబ్బంతా నీ పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో వుంది. దాని

సంగతి తరువాత చూసుకోవచ్చు. ఇప్పుడు ఏ పని చక్కబెట్టుకో! సూట్‌కేస్‌లో పదిహేమవేలున్నాయి. జాగ్రత్త!'' అంటున్నప్పుడు ఆమె ఎడమచేతిమీది 'రాము' అనే అక్షరాల్ని చివరిసారిగా చూసుకున్నాడు రాముడు.

వాకిట్లో స్కూటర్ దగ్గరమంచున్న పెంచలయ్య కాళ్ళమీద గబుక్కున మోకరిల్లాడు ఉబికివస్తున్న కన్నీళ్ళతో! 'మా అమ్మ ఏ మోసగాడి వాతపడిందో అనుకున్నాను. ఒళ్ళంతా పుచ్చిపోయి ఏ దిక్కుమాలిన చావు చచ్చిందో అనుకున్నాను. మా అమ్మకు బతుకునిచ్చినావు. నువ్వు పులివికావు, తోడేలువి కావు. మా అమ్మ పాలిటి దేవుడివి!'' అని మౌనంగా జేజేలు పలికాడు.

''అరే! ఏమిటిదీ? లే!... నేనూ వస్తున్నా స్టేషన్‌దాకా!'' అంటూ లేవనెత్తాడు పెంచలయ్య.

టిక్కెట్టు కొనిచ్చి రాముణ్ణి రైలెక్కించి ''కండక్టర్ రాగానే బెర్త్ అడిగి తీసుకో!'' అన్నాడు.

''అక్కడ నీకేమైనా ఇబ్బందులొచ్చిపడితే వెంటనే నాకు ట్రంకాల్ చెయ్యి'' అంటూ తన చిరునామా వున్న కార్డుముక్క ఇచ్చాడు.

రైలు బయలుదేరింది. శక్తి పుంజుకుని. రాముడి గుండె స్పందిస్తోంది. కొత్తగా తడి నింపుకొని! ఎక్కడున్నా తన క్షేమం కోరుకుంటూ తన జ్ఞాపకాలతోనే బతుకుతున్న అమ్మ వుంది తనకు. ముమ్మూర్తులా అమ్మను పోలిన ఓ చెల్లి వుంది. కన్నతండ్రిని మరిపించే మహోన్నత వ్యక్తిత్వం వున్న ఓ మానవతావాది అండవుంది. తనకు లేనిది ఏముందీలోకంలో? నిద్రపోలేదు రాముడు. ఈ ఊహలకంటే సుఖమైనదా నిద్ర?

ఉదయం ఏడుగంటలవేళ రైలుదిగాడు రాముడు. నీరెండలో నడుస్తూ నూతనోత్సాహంతో పల్లెకు బయలుదేరాడు. నిశ్చయ తాంబూలాల హడావుడి నేడే! గుండెనిండా



ధైర్యమే వుందతని?..

తెల్లవారుజామువెప్పుడో తొలకరి జల్లుల చేత వలుగులు పెట్టించుకున్న నేలమీద పిల్లిమొగ్గలు వేస్తున్న గాలి మట్టివాసన వేస్తోంది. బాటకిరువైపులా కంచెల్లో, బీడు నేలల్లో పూచిన రకరకాల పూలు పిచ్చిగా నవ్వుతూ తుమ్మెదలకూ, సీతాకోకచిలుకలకూ విందులు చేస్తున్నాయి. తల్లిచాటు కన్నెపిల్లలా ఏ పచ్చని గుబురులోనో నక్కిన కోయిలచాన కొంటెగా రాగాలు తీస్తోంది. దారి పొడుగునా తోటలనిండా గుత్తులు గుత్తులుగా వేళాడుతున్న మామిడి పిందెలు పురిటివాసనలతో పసిపిల్లల్లా మిసమిసలాడుతున్నాయి.

భూలోక సౌందర్యం ఇదివరకెన్నడూ లేనంత విశిష్టంగా కొత్త కోణాల్లోంచి కనిపిస్తోంది. రాముడికిప్పుడు. జీవి ఆశ్రయం పొందగలిగిన ఒకే ఒక లోకం భూమి. జీవికి చావు పుట్టుకలున్నాయి. కానీ, జీవజాతికి మరణం లేదిక్కడ. చెట్టు పుష్పిస్తుంది. పరాగం ఫలిస్తుంది. చెట్టు మోడై చచ్చుబారినా, పరాగ సంపర్కవేళ అది పొందిన ఆనందానుభూతితో దాని జన్మ ధన్యమవుతుంది. యుగాలు గడిచినా దాని గురుతులు పచ్చగా పల్లవిస్తూనేవుంటాయి. లేకపోతే ఆ అంచె తెగిపోదూ? భూగోళం మృతప్రాయమై పోదూ? పరాగభరితంగా పరిమళించడం కోసమే ప్రాణి పుట్టుక. ప్రాణి మనుగడ కోసమే పరాగోత్పత్తి! మొగ్గల్ని గిల్లేది విధికాదు. పిప్పాళ్ళు చిమ్ముకోవద్దని శాశిస్తే పువ్వులు నినవు. ఆనందం పంచుకునే ఈడుకొక జోడు లేకపోతే జీవితం ఎందుకు? ఈ భూమికి పూజ్యత ఎందుకు?

చెంగుచెంగున గంతులు వేస్తున్న తువ్వాయిని అదిలిస్తూ, నెత్తిన పేడతట్టతో వస్తూ కనిపించింది అరుణ. ఊరి మొగదల ఉన్న దిబ్బలో పేడ కుమ్మరించి, హర్ష పులకాంకితురాలై అక్కడే బొమ్మలా నిలబడి పోయింది.

రాముడు ఆమెను సమీపించాడు. "నా చ్చేసినా అరుణా! మాయమ్మ సాక్షిగా చెప్తా వుండా — నీ మెళ్ళో తాళి కట్టేది నేనే!" అన్నాడు దృఢంగా.

తడిసి మిలమిలలాడుతున్న కళ్ళతో "నేమూ మాయబ్బ సాక్షిగా చెప్తావుండా — నువ్వు నాకంటిముందు వుండాల్నేగానీ, ఇంకొకణ్ణి కట్టనిస్తానా తాళి?" అందామె నిష్కారంగా.

ఎదురెదురుగా నించుని ఒకర్నొకరు బుజ్జగించుకుంటున్న ఆ ఇద్దరూ పూలదోసిళ్ళతో పరస్పరం పుప్పొళ్ళ తలంబ్రాలెత్తి పోసుకుంటున్న పూదీవెల్లా కనిపిస్తున్నారు ✱

